సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న వజ్రేశ్‌యాదవ్ తదితరులు

ఘట్‌కేసర్: ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదలకు అండగా నిలుస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్ అన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన మున్సిపాలిటీకి చెందిన రామకృష్ణకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 27,500లు, అశ్ర బేగంకు రూ. 60 వేల చెక్కును బీ బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మాజీ చైర్ పర్సన్ పావనీ జంగయ్యతో కలిసి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు యాదగిరి యాదవ్, రమేశ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షప్రధాన కార్యదర్శి ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు నాగరాజ్ ముదిరాజ్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులుయాదవ్, జంగయ్యయాదవ్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లేశ్, రవీందర్, ఆంజనేయులుపంతులు, నరేశ్‌గౌడ్, శశిధర్, ఖయూమ్, శ్రీనివాస్, ఫరూక్, అశ్రాఫ్ పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ వికలాంగుల కాలనీ నుంచి సాయిబాబా కమాన్ వరకు వెళ్లే దారిలో ఏర్పడిన గోతులతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక శ్రీసాయి ఆటో యూనియన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు యూనియన్ సభ్యులను ప్రశంసించారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్‌యాదవ్, కార్తీక్‌రెడ్డి, శ్రీసాయి ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి



చాన్‌కట్ట (ఫైల్)

మేడ్చల్‌రూరల్: విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి చెందిన సంఘటన గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన కాపురి చాన్‌కట్ట(32) గుండ్లపోచంపల్లి పరిధిలో సాంబశివరావు ఇటుక బట్టీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. బుధవారం ఉదయం అతను మోటార్ ఆఫ్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటుక బట్టీ యజమాని నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం చోటు చేసుకుందని తోటి కార్మికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ఘట్‌కేసర్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన బుధవారం ఘట్‌కేసర్ పీఎస్ పరిధిలోని ఘనాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్సై శేఖర్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఘనాపూర్‌లో గ్యాస్ పైప్‌లైన్ పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతుడు దినసరి కూలీ అయిఉండొచ్చని భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలు తెలిసిన వారు ఘట్‌కేసర్ పీఎస్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

పారిశుద్ధ్య కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

అల్వాల్: పారిశుద్ధ్య కార్మికులకు సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని అల్వాల్ సర్కిల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. కార్మికుల దినోత్సవం సందర్భంగా ఆయన కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని, జనాభా పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల పెంపు, హెల్త్ కిట్లు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఏజెన్సీ వ్యవస్థ ఎత్తివేసి కార్పొరేషన్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు.

కష్టపడిన వారికే సముచిత స్థానం

రామంతాపూర్: రామ్‌రెడ్డినగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, వార్డు కమిటీ సభ్యుడు చేవెళ్ల బాలయ్య బుధవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డిని కలిసి హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకానికి తన పేరును పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. తాను గత 20 ఏళ్లుగా ఉప్పల్ సర్కిల్‌లోని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికే పార్టీ పదవులు దక్కుతాయని ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తున్న బాలయ్యకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఆయన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

తగ్గేదేలే..

10వ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

కార్పొరేట్ స్కూళ్లతో సమానంగా ఉత్తీర్ణత ● గిర్మాపూర్ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో విజయదుందుభి మోగించారు. కార్పొరేట్ స్కూల్ విద్యార్థులకు తామేమీ తక్కువ కాదన్నట్లు వారితో పోటీపడి మార్కులు సాధించారు. ప్రభుత్వ లక్ష్యానికి తగినట్లుగా గిర్మాపూర్ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు.

గిర్మాపూర్ ఫస్ట్ .. రాజబొల్లారం లాస్ట్

మేడ్చల్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి సత్తా చాటారు. మండలంలో 13 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 583 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 448 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

- మేడ్చల్ మున్సిపాలిటీలో పదిధిలోని గిర్మాపూర్ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలవగా , రాజబొల్లారం పాఠశాల 56శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్ బాలురలో 79శాతం, మేడ్చల్ బాలికలలో 76శాతం, గుండ్లపోచంపల్లిలో 79శాతం, అత్వెల్లి 71శాతం, గౌడవెల్లి 85శాతం, పూడూర్ 62శాతం, రావల్‌కోల్ 70శాతం, నూతన్‌కల్ 72శాతం, డబీల్‌పూర్ 72శాతం, మునీరాబాద్ 88శాతం. శ్రీరంగవరం పాఠశాలలో 92శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.



రచన(570)



పూజిత (564)

- కిష్టాపూర్‌లోని సాంఘిక సంక్షేమ శాఖా గురుకుల పాఠశాలలో 97శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది.మేడ్చల్ బాలికల పాఠశాల విద్యార్థిని రచన 570 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, గురుకుల పాఠశాలకు చెందిన వి.పూజిత 564 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. గురుకుల పాఠశాలకు చెందిన టి.శాలిని 548. ఎం .హేమశ్రీ 542,టి.అశ్విని 548, మనీషా 542, శ్రీరంగవరం గ్రామానికి చెందిన హరిప్రియ 558, అత్వెల్లికి చెందిన వంశీ 556 ,గిర్మాపూర్‌కు చెందిన టి.మౌనిక 540 మార్కులు సాధించారు.

శామీర్‌పేట్ మండలంలో..

పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబర్చారు. 77 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి కమలాకర్ తెలిపారు. మండలంలో 315 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 243 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా మండలంలో పొన్నాల్ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, లాల్‌గడి మలక్‌పేట జెడ్పీ పాఠశాలకు విద్యార్థిని కీర్తి 542 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

మూడుచింతలపల్లి మండలంలో..

మూడుచింతలపల్లి మండలంలో 179 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 143 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. లక్ష్మాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రియాంక 556 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.



కీర్తి



ప్రియాంక

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ



శమంతకమణి (543)



సుహాసిని, (542)

కీసర: ఉమ్మడి కీసర మండలంలో ఎనిమిది ప్రభుత్వ పాఠశాలలో 625 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 481 విద్యార్థులు (76.96 శాతం) ఉత్తీర్ణత సాధించారు. చీర్యాల జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని శమంతకమణి 543 మార్కులతో మండలంలో టాప్‌గా నిలిచింది, రెండవ స్థానంలో నాగారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని సుహాసిని 542 మార్కులు, మూడో స్థానంలో దమ్మాయిగూడ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి లక్ష్మణ్ దమ్మాయిగూడ 538 మార్కులు సాధించారు. కీసరగుట్టలోని గురుకుల పాఠశాలలో సాయికిరణ్ 555 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా, 71 మంది విద్యార్థులకు 68 మంది (95.78 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 18 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.



లక్ష్మణ్ (538)



సాయికిరణ్ (555)

'పది'లో బాలికలదే పైచేయి

- 92.59 శాతం ఉత్తీర్ణతతో సత్తాచాటిన బాలికలు
- 89.06 శాతం బాలుర ఉత్తీర్ణత
- వివరాలు వెల్లడించిన డీఈఓ విజయకుమారి



సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో బాలికలు సత్తా చాటారు. జిల్లాలో 896 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి. మార్చిలో జరిగిన పదోతరగతి పరీక్షలకు 47,235 మంది విద్యార్థులు హాజరు కాగా, ఇందులో 42,870 (90.76 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారి(డీఈఓ) ఐ.విజయకుమారి తెలిపారు. బాలురు 24,487 మంది పరీక్షలకు హాజరు కాగా, ఇందులో 21,808(89.06శాతం) మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. బాలికల్లో 22,748 మంది పరీక్షలకు హాజరు కాగా, 21,062(92.59 శాతం)మంది ఉత్తీర్ణత సాధించారన్నారు.

ఘట్‌కేసర్‌లో 75.26 శాతం ఉత్తీర్ణత

ఘట్‌కేసర్: పదో తరగతి ఫలితాల్లో ఘట్‌కేసర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 75.26 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 485 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 365 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఏదులాబాద్ జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థిని ప్రవల్లిక 541 మార్కులు, చందన 527, కొర్రెముల్ జెడ్పీ పాఠశాల విద్యార్థి తరంగ్ 525, ఏదులాబాద్ జెడ్పీ పాఠశాల విద్యార్థి లక్ష్మీచంద్రిక 522, కొర్రెముల్ విద్యార్థి సాయివాణి 519, ఘట్‌కేసర్ బాలుర పాఠశాల విద్యార్థి ధీరజ్ 510, ఘట్‌కేసర్ బాలికల పాఠశాల విద్యార్థి అక్షయ 508, అశ్విని 505 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

మెరిసిన గురుకుల విద్యార్థులు..

ఏదులాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల ఉప్పల్ బాలుర పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శివ 558 మార్కులు, హేమంత్ 545, చైతన్య 543 మార్కులు సాధించారు.



ప్రవల్లిక (541)



చందన (527)



శివ (558)



హేమంత్(545)



చైతన్య(543)

జవహర్‌నగర్‌లో..

పదవ తరగతి ఫలితాల్లో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. జవహర్‌నగర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎస్‌కె.గౌస్ 538 మార్కులు సాధించారు. 93 మంది విద్యార్థులు పాసవ్వగా 66.9 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలాజీనగర్ జెడ్పీహెచ్ఎస్‌లో అరుణ్‌తేజ 533, ఉషా 528,, జెనిలియా డేవిడ్ 525, రూపా 513, సింధూ వర్షిణి 511, ప్రతాప్ సింగ్ 509 మార్కులు సాధించారు. 119 మంది విద్యార్థులు పాసవ్వగా 75 శాతం ఉత్తీర్ణత సాధించారు.



ఎస్‌కె.గౌస్ (538)



అరుణ్‌తేజ (533)



ఉషా (528)

జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్చండి

మేడ్చల్: మేడ్చల్ పట్టణంలోని జిల్లా రిజిస్ట్రార్ , సబ్ రిజిస్టార్ కార్యాలయాలను జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోకి మార్చాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రులు, అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం వారు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా రిజిస్ట్రార్ ,సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో సరైన వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రెండు కార్యాలయాలను జిల్లా పరిషత్ కార్యాలయంలోకి మార్చాలని మంత్రులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ గౌతమ్‌లకు విన్నవించినట్లు తెలిపారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా పరిషత్,మండల పరిషత్ కార్యాలయాలు త్వరలోనే ఖాళీ అవుతున్న నేపథ్యంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలను మార్చాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, సత్యనారాయణ ,పోచయ్య,సుదర్శన్‌రెడ్డి, మహేష్, సంతోష్,స్వామి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొండాపూర్‌లో ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న వజ్రేశ్‌యాదవ్

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని కొండాపూర్‌లో దేవి ఫిల్లింగ్ స్టేషన్‌ను బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా టీ పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పావనీజంగయ్య, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, అప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముత్యాలుయాదవ్, రాధాకృష్ణయాదవ్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకుడు కల్పన, శంకర్, భరత్‌కుమార్, సేల్స్ ఆఫీసర్ ఉపేందర్, నరేశ్‌గౌడ్, శశిధరన్ పాల్గొన్నారు.

కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలి

సాక్షి,సిటీబ్యూరో: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తల్తెకుండా క్రయవిక్రయాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పౌర సరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ యాసంగి వడ్ల కొనుగోళ్లు , సన్న బియ్యం పంపిణీ, తాగునీటి సరఫరా తదితర విషయాల్లో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.రైతు సంక్షేమంలో భాగంగా జిల్లాలో 13 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024–25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.సన్నాలకు సత్వరమే బోనస్ చెల్లింపులు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమచేయాలన్నారు. కార్యక్రమంలో మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి. విజయేందర్‌రెడ్డి,సివిల్ సప్లై జనరల్ మేనేజర్ సుగుణ బాయి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు



కస్తూరి రంగన్ సేవలు ఎనలేనివి

కీసర: ఇస్రో మాజీ ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.కస్తూరి రంగన్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు అన్నారు. బుధవారం రాంపల్లిలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో కస్తూరి రంగన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. కస్తూరి రంగన్ హయాంలోనే ఇస్రో ప్రపంచంలో ఎదురులేని శక్తిగా ఎదిగిందన్నారు. ఆయన శాస్త్రవేత్తగా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రముఖ విద్యావేత్తగా ఢిల్లీలోని జెఎన్‌యూకు వైస్ ఛాన్సలర్‌గా, రాజస్థాన్ కేంద్రీయ విశ్వ విద్యాలయం, ఎన్ఐఐటీ విశ్వవిద్యాలయాలకు చాన్సలర్‌గా సేవలందించారన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారాలతో గౌరవించిందనిన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ కె.సుశీల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో కంప్యూటర్లు చోరీ

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి కంప్యూటర్లు ఎత్తుకెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే గత నెల 28న సాయంత్రం కళాశాల అటెండర్ కళాశాల గదులు, గేటుకు తాళం వేసి ఇంటికి వెళ్లాడు. మంగళవారం ఉదయం మెయిన్ గేటు తెరిచి లోపలికి వెళ్లిన అతను ప్రిన్సిపాల్ గది తాళాలు,గ్రిల్స్ పగులగొట్టి కనిపించడంతో వెంటనే ప్రిన్సిపాల్ హిమాయతుల్లాకు సమాచారం అందించాడు. దీంతో కాలేజీకి వచ్చిన ప్రిన్సిపాల్ గుర్తుతెలియని వ్యక్తులు తన గదిలోని 4 కంప్యూటర్లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించారు. చోరీకి గురైన కంప్యూటర్ల విలువ రూ. 60 వేలకు పైగా ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

26 కేజీల గంజాయి స్వాధీనం

ఇద్దరి అరెస్ట్

మేడ్చల్‌రూరల్: గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులకు అదుపులోకి తీసుకున్న మేడ్చల్ పోలీసులు వారి నుంచి 26 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. రాజస్థాన్ కు చెందిన సురేంద్ర సింగ్(34) గత కొంత కాలంగా అర్మూర్‌లోని ఓ హోటల్‌లో వంట మనిషిగా పని చేస్తున్నాడు. హోటల్ వ్యాపారం సరిగా లేకపోవడంతో యజమాని అశోక్ సులువుగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి అమ్మకాలు చేపట్టాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో తన వద్ద పనిచేస్తున్న సురేంద్ర సింగ్‌తో పాటు రాజస్థాన్‌కు చెందిన డ్రైవర్ రాజ్‌కుమార్‌లతో ఒడిశా నుంచి అర్మూర్‌కు గంజాయి తరలించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అందుకు గాను రూ.20 వేలు చెల్లిస్తానని చెప్పడంతో వారు అందుకు అంగీకరించారు. ఈ క్రమంలో సురేంద్రసింగ్, రాజ్‌కుమార్ ఒడిశాలో గంజాయి వ్యాపారి వద్ద 26.62 కేజీల గంజాయి (26 ప్యాకెట్లు) కొనుగోలు చేసి ట్రాన్స్‌పోర్ట్ లారీలో మంగళవారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లంపేట్ చౌరస్తాకు చేరుకున్నారు. దీనిపై పోలీసులకు సమాచారం అందడంతో మేడ్చల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ సిబ్బందితో కలిసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా 26 గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. నిందితులను అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు.

క్రాంతీ కీన్ స్కూల్‌లో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కుషాయిగూడ ఏసీపీ మహేష్ తదితరులు

కీసర: పహల్గాం ఘటనలో మృతిచెందిన వారికి నివాళిగా బుధవారం దమ్మాయిగూడలోని క్రాంతీ కీన్ స్కూల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కుషాయిగూడ ఏసీపీ మహేష్, జవహర్ నగర్ సీఐ సైదయ్య, ఎస్ఐ ఇద్రీస్ అలీ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మహేష్ మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. పహల్గాం ఘటన అందరినీ తీవ్రంగా కలిచివేసిందన్నారు. మృతులకు నివాళిగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో క్రాంతి కీన్ స్కూల్ అధ్యక్షులు ఎస్.మనోహర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ పీఎస్ఆర్.క్రాంతి, డైరెక్టర్ లావణ్య, ప్రిన్సిపల్ కళ్యాణి, హెచ్‌వోడీ జాకబ్, అబ్దుల్, లక్ష్మణ్, శ్రీనివాస్, మధులత, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

కాప్రా: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు క్యాడర్ టెక్ మహేంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నారు. పలు రకాల కంప్యూటర్ కోర్సుల్లో యువతకు శిక్షణ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 4 నెలల పాటు ఉచితంగా శిక్షణ అందించి కార్పొరేటర్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు టెక్ మహేంద్ర ఫౌండేషన్ ప్రతినిధి నాగరాజు తెలిపారు. 18 నుంచి 27 ఏళ్లలోపు యువత ఇంటర్, డిగ్రీ (పాస్ అండ్ ఫెయిల్) అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల యువత ఈసీఐఎల్‌లోని తమ టెక్ మహేంద్రా ఫౌండేషన్ కార్యాలయంలో మే 5వ తేదీలోగా దరఖాస్తులు ఇవ్వాలని కోరారు.